క్లుప్తంగా

అశ్వత్థంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి



నారాయణస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అశ్వత్థం లోని నారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వర స్వాములను శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ పాలకమండలి చైర్మన్ చిక్కేపల్లి శ్రీనివాస రెడ్డి, ఈఓ సుబ్రమణ్యం, అర్చక స్వాములు బాల సుబ్రమణ్య శర్మ, సుదీర్ కుమార్ శర్మ, సునిల్ కుమార్ శర్మ ఎమ్మెల్యేను సన్మానించి, స్వామి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

టీడీపీ నాయకుడి దౌర్జన్యం

బుక్కరాయసముద్రం: చెన్నంపల్లి గ్రామంలో పేదల ఇళ్ల పట్టాలపై టీడీపీ కార్యకర్త దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని బాధితులు వాపోయారు. వివరాలు..చెన్నంపల్లి గ్రామంలో సర్వే నంబర్ 210లో 23 మంది పేదలకు ప్రభుత్వం జగనన్న హౌసింగ్ పథకం కింద ఇళ్ల పట్టాలు మంజూరు చేసింది. వీటిలో కవిత, జయమ్మ, ఆదిలక్ష్మి, రాజమ్మ, నాగలక్ష్మి, కళావతికి సంబంధించిన ఇళ్ల పట్టాల స్థలాల్లో టీడీపీ కార్యకర్త పెదయ్య ఈ భూమి తనదేనని దౌర్జన్యంతో హద్దుల రాళ్లు తొలగించి, ట్రాక్టర్‌తో దున్నేశాడు. ఇళ్లు కట్టుకోనీకుండా పెదయ్య అడ్డు పడుతున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

గుత్తి: పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ స్వగృహంలో దూదేకుల సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్లను శుక్రవారం ఆవిష్కరించారు. మున్సిపల్ చైర్ పర్సన్‌తో పాటు పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ హుస్సేన్ పీరాతో కలిసి నూర్‌బాషా సంఘం నాయకులు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నూర్‌బాషా సంఘం అధ్యక్ష, గౌరవాధ్యక్షుడు నబీరసూల్, ఫక్రుద్దీన్, కార్యదర్శి డీకే హుస్సేన్ పీరా, జిల్లా సహాయ కార్యదర్శి సిలార్, షఫి తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణానికి చర్యలు

గుత్తి రూరల్: బేతాపల్లి గ్రామ శివారులో నూతన కల్వర్టు నిర్మాణానికి పంచాయతీ రాజ్ డీఈ మురళీధర్ శుక్రవారం పరిశీలించారు. సర్పంచ్ చిన్న ఆంజనేయులు చొరవతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి ఆదేశించారు. దీంతో పీఆర్ డీఈ మురళీధర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి పర్యటించారు.

ఉపాధి బిల్లులు చెల్లిస్తాం

పుట్లూరు: పెండింగ్‌లో ఉన్న ఉపాధి బిల్లులు చెల్లింపునకు కృషి చేస్తామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన కందికాపుల గ్రామంలో చేపడుతున్న ఉపాధిహామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మస్టర్లను తనిఖీ చేసి కూలీల సమస్యలపై ఆరా తీశారు. ఏపీడీ వెంకటరత్నం, ఎంపీడీఓ యోగానందరెడ్డి, సాంకేతిక, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటా ఆప్యాయ పలకరింపు



సమస్యలు తెలుసుకుంటున్న హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్ : పట్టణంలోని అంబేడ్కర్‌నగర్ కాలనీలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి శుక్రవారం జనచైతన్య యాత్ర నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుంచి అందిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ వార్డు సెక్రటరీలను ఆయన ఆదేశించారు. ఆయన జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి వసంతం మౌలేశ్వరి, వార్డు వైఎస్సార్ సీపీ నాయకుడు అంజి, కౌన్సిలర్లు రంగనాథరెడ్డి ఆకుల చిన్ననాగిరెడ్డి, రాఘవేంద్ర, మాజీ కౌన్సిలర్ బాబు, వరదలయ్య, భాస్కర్, రంగనాథరెడ్డి, నాయకులు కేశవరెడ్డి, జావీద్, బాబా, ప్రదీప్‌రెడ్డి, వాసు, సూర్యనారాయణరెడ్డి, హరినాథరెడ్డి, గణేష్, పర మేష్, రామకృష్ణ, వేణు, నాయకులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించాలి

శింగనమల: సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలని జిల్లా మలేరియాధికారి డి.ఓబులు అన్నారు. శుక్రవారం మండలంలోని పోతురాజుకాల్వ గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. దోమల ద్వారా మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, మెదడు వాపు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం చేపట్టే ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నిరుపయోగంగా ఉన్న వస్తువులు, సామగ్రిని ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి నూర్‌బాషా, సూపర్‌వైజర్ శేఖర్, గోవింద్, ఆరోగ్య కార్యకర్త హేమలత , సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సురక్షిత నీరు

గుత్తి రూరల్: గ్రామాల్లో ప్రతి ఇంటికీ సురక్షిత నీరు అందించడమే ధ్యేయమని జల్‌జీవన్ మిషన్ జాతీయ నిపుణులు కపిల్‌దేవ్ శర్మ, కులదీప్ బద్వాల్ పేర్కొన్నారు. శుక్రవారం కొజ్జేపల్లి, చెర్లోపల్లి, అనగానదొడ్డి, పెద్దొడ్డి గ్రామాల్లో జాతీయ జల్‌జీవన్ మిషన్ కేంద్ర బృందం పర్యటించింది. వారు మాట్లాడుతూ 2024 లోపు ప్రతి ఇంటికీ కొళాయి ఏర్పాటు చేయాలన్నారు. జల్‌జీవన్ మిషన్ జిల్లా ప్రాజెక్టు అధికారి నాగాంజన్‌రెడ్డి, ఎకో సంస్థ సీఈఓ ఉస్మాన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రాజ్‌కుమార్, ఏఈ మంజునాథ్, ఈఓ ఆర్డీ శివాజీరెడ్డి, సర్పంచ్‌లు వెంకటేష్, రామలింగమయ్య, లక్ష్మీదేవి, ఎఫ్‌ఏ ఉపేంద్రరెడ్డి, ఎంపీటీసీ వీరన్న, జేజేఎం కోఆర్డినేటర్ మాళీశ్వర్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకు పాలన ఘనత జగనన్నదే

- ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి



సంక్షేమ పథకాలపై మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: ప్రజల వద్దకే పాలన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి తెలిపారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తూ పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న జగనన్నకు మీ చల్లని దీవెలనందించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. శుక్రవారం పట్టణంలోని 5వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన ఇంటింటికీ మూడున్నరేళ్ల జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ చేకూరిన లబ్ధిని వివరించారు. అర్హత ఉండి ఇంకా ఏవైనా పథకాలు అందాల్సి ఉందా? అని ఆయన ఆరా తీశారు. కాలనీల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరారు. తాగునీటి సమస్య సత్వరమే పరిష్కరించాలని, మూడు నెలల్లోపు డ్రైనేజీలు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.వార్డులో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రామలక్ష్మి అనే వృద్ధురాలికి వైద్య ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే రూ.20వేలు సాయం అందించారు. కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ ఎనుముల భాస్కర్, మున్సిపల్ కమిషనర్ బండిశేషన్న, కౌన్సిలర్లు చెన్నమ్మ, లింగన్న, రవీంద్ర, సుధాకర్, కోఆప్షన్ సభ్యులు రాజశేఖర్, నూర్‌నిజామి, సింగిల్‌విండో అధ్యక్షుడు సుంకిరెడ్డి, వార్డు సచివాలయ కన్వీనర్ జెన్నేమస్తాన్, వార్డు ముఖ్యనాయకులు ఉడదాల హనుమేష్, వసంత్, అధికారులు, వార్డు కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధే జగనన్న ధ్యేయం



పథకాల లబ్ధిని అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల: రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శుక్రవారం మండలంలోని వెస్ట్ నరసాపురం, నాగులగుడ్డం గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ కుల,మతం, పార్టీ అని చూడకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేరుస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి, గాంధీజీ కలలుగన్న స్వరాజ్య స్థాపనకు కృషి చేస్తున్నారన్నారు. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారన్నారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ సున్న వడ్డీ, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ పంటల బీమా పథకాలపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, వైఎస్సార్ సీపీ నాయకులు తరిమెల భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ వెంకట్రాముడు, గాండ్ల కార్పొరేషన్ డైరెక్టర్ నరసయ్య, ఎంపీటీసీ మొరార్జీ, వైఎస్సార్‌సీపీ నాయకులు నగేష్, డీలరు మల్లికార్జునరెడ్డి, చెన్నకేశవులు, ఈఓఆర్డీ శివనారాయణరెడ్డి, ఏఓ చిన్నమ్మ, ఏపీఎం నారాయణస్వామి, ఏపీఓ శ్రీనివాసులు, ట్రాన్స్‌కో ఏఈ విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి ఓబిరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్థలం పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న డీటీసీ శివరామప్రసాద్

తాడిపత్రి టౌన్: మండలంలోని చిన్నపొలమడ పంచాయతీ పరిధిలో ఆర్టీఓ కార్యాలయానికి ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శివరామప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సొంత నిధులతో నిర్మించిన మెటల్ రోడ్డును ఆయన పరిశీలించారు. త్వరలోనే ఆర్టీఓ కార్యాలయం భవన నిర్మాణం, డ్రైవింగ్ ట్రాక్ పనులకు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డితో కలిసి భూమి పూజ చేయనున్నట్లు అధికారులు తెలిపా రు. ఎంవీఐలు శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలి

పెద్దవడుగూరు : వాహనాలు నడిపే ప్రతి వ్యక్తీ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలను తీసుకోవాలని గుంతకల్లు ఆర్‌టీఓ రాజాబాబు , ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్, గుత్తిరోడ్డు సర్కిళ్లలో జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. వాహనాలు నడిపేవారికి డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా పొందాలన్నారు. ఏఎస్‌ఐ నారాయణనాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీఓగా చిట్రా శ్రీనివాసులు

గుత్తి రూరల్: గుత్తి ఎంపీడీఓగా చిట్రా శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గుత్తి ఎంపీడీఓ అమృతరాజ్ జెడ్పీ ఏఓగా బదిలీపై వెళ్లడంతో అక్కడ పని చేస్తున్న చిట్రా శ్రీనివాసులును గుత్తి ఎంపీడీఓగా నియమించారు. ఎంపీడీఓ చిట్రా శ్రీనివాసులు ఎంపీపీ గాండ్లపాటి విశాలాక్షి, వైఎస్సార్‌సీపీ గుత్తి మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డిలను కలిశారు. ఎంపీడీఓను సర్పంచ్‌లు మజ్జిగ గోపాల్,రామలింగమయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మీకాంత రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈఓఆర్డీ శివాజీరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లపట్టాలివ్వాలి

గుంతకల్లుటౌన్: నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం కింద అర్హులందరికీ ఇళ్ల పట్టాలివ్వాలని, పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు చొప్పున ఇవ్వాలని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణ ప్రాంతాల్లో ప్రస్తుతం లబ్ధిదారులకు ఇస్తున్న రూ.1.80 లక్ష కూలీలకు సరిపోవడంలేదన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసులు, గుత్తి కార్యదర్శి నిర్మల పాల్గొన్నారు.

‘పది’లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి





మాట్లాడుతున్న డివిజనల్ అభివృద్ధి అధికారి ఓబులమ్మ , స్టడీ మెటీరియల్ అందిస్తున్న ఎస్‌ఐ రాఘవరెడ్డి

గార్లదిన్నె: పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని డివిజనల్ అభివృద్ధి అధికారి ఓబులమ్మ పేర్కొన్నారు. శుక్రవారం కొప్పలకొండ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన మొబైల్ ఆధార్ కేంద్రాన్ని డివిజనల్ అభివృద్ధి అధికారి ఓబులమ్మ పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రోజూ కనీసం 60 మంది ఆధార్ సేవలు అందించాలన్నారు. ఎంపీడీఓ విజయభాస్కర్, ఈఓఆర్డీ వెంకటలక్ష్మి, ఎంపీపీ వెంకటనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నార్పల: ప్రతి విద్యార్థీ బాగా చదివి రాబోవు పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ చూపాలని ఎస్‌ఐ రాఘవరెడ్డి అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలూ ముఖ్యమన్నారు. క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందన్నారు. మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఎస్‌ఐ రాఘవరెడ్డి చేతులమీదుగా శుక్రవారం అందించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ చైర్మన్ , హిందీ పండితుడు జూటూరు షరీఫ్ ఆధ్వర్యంలో స్టడీమెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంజనేయులు, పేరెంట్స్ కమిటీ మెంబర్ పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: పదో తరగతి పరీక్షలకు ప్రణాళికతో చదవాలని మున్సిపల్ కమిషనర్ బండిశేషన్న తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బండిశేషన్న పట్టణంలోని రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్‌కు వెళ్లి ఉపాధ్యాయులు, విద్యార్థులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. హెచ్‌ఎం ఉమామహేశ్వరరావు, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్ పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : పదో తరగతి విద్యార్థులు ఇష్టపడి చదివితేనే వందశాతం ఉత్తీర్ణత సాధ్యమవుతుందని ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఎంఈఓ రాముడు, హెచ్‌ఎం సుధాకర్‌బాబు అన్నారు. శుక్రవారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈఓపీఆర్డీ నాగేశ్వరశాస్త్రి పాల్గొన్నారు.

యాడికి: మండల కేంద్రంలోని చౌడేశ్వరి కల్యాణ మండపంలో రెడ్డి సేవా సంఘం ఆధ్వర్యంలో పదోతరగతి పరీక్షలపై విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈఓ కాశెప్ప, సైకాలజిస్ట్ స్వప్న, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల వర్తింపు



సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దపప్పూరు: గత ప్రభుత్వంలో పలుకుబడి ఉన్న వారికి మాత్రమే పథకాలు వర్తింపజేశారని, జగనన్న పాలనలో ఎలాంటి వర్గభేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నాయకులు అధికారులతో కలిసి దేవునిఉప్పల పాడు గ్రామంలో ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ ప్రభుత్వం ఏర్పాటైన ఈమూడున్నరేళ్లలో గ్రామస్తులకు సంక్షేమ పథకాల ద్వారా ఎంతమేర లబ్ధి చేకూరిందన్న విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేశారు. కార్యక్రమంలో యువనాయకుడు కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జాతీయ ఉపాధిహామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, జెడ్పీటీసీ రమాదేవి, ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, వైస్ ఎంపీపీలు రామిరెడ్డి, జిల్లా పార్లమెంట్ జనరల్ సెక్రట్రీ రవిప్రసాద్ రెడ్డి,సర్పంచు వెంకట్రాజు, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సీనియర్ నాయకులు చిక్కేపల్లి రామేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ అనిల్ కుమార్ రెడ్డి, ముచ్చుకోట అమర్ నాథరెడ్డి, జనార్దన్ రెడ్డి, రంగేశ్వర్ రెడ్డి, శింగనగుట్టపల్లి గంగరాజు, రెడ్డిపల్లి నాగరాజు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పరిశోధనలు తెలియజేయండి



వివరాలు తెలుసుకుంటున్న ఉద్యాన యూనివర్సిటీ బోర్డు మెంబర్ కేశవరెడ్డి

బుక్కరాయసముద్రం: ఉద్యాన పంటల సాగులో శాస్త్రవేత్తలు చేస్తున్న పరిశోధనలు ఎప్పటికప్పుడు రైతులకు వివరించాలని హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు కేశవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రేకులకుంటలో ఉన్న ఉద్యాన పరిశోధన స్థానాన్ని పరిశీలించారు. పరిశోధన స్థానంలో భవనాలను, అడ్మినిస్ట్రేషన్ కార్యాలయాలు, పరిశోధనా భవనాలను పరిశీలించారు. ఎంత మంది శాస్త్రవేత్తలు, దినసరి కూలీలు పని చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. దినసరి కూలీలకు జీతాలు సక్రమంగా చెల్లించాలని కేశవరెడ్డిని కోరారు. రేణుక ఫర్టిలైజర్ నుంచి వ్యర్థ పదార్థాలతో కాలుష్యం పెరిగుతోందని కేశవరెడ్డి దృష్టికి గ్రామస్తులు, శాస్త్రవేత్తలు తీసుకొచ్చారు. ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ దీప్తి, డాక్టర్ విమల, రైతులు మల్లికార్జున, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాక్షన్ గ్రామాలపై దృష్టి పెట్టండి

యల్లనూరు: మండల వ్యాప్తంగా ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎస్పీ చైతన్య పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మట్కా, పేకాట తదితర అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఏఎస్‌ఐ సంపత్‌కుమార్, కానిస్టేబుల్ నవీన్, జనార్దన్ నాయక్ పాల్గొన్నారు.

రేపు పోలీసు కానిస్టేబుళ్ల పరీక్ష

గుత్తి: పట్టణంలో పోలీసు కానిస్టేబుళ్ల పరీక్షలు ఆదివారం జరుగనున్నాయి. పరీక్షలకు అధికారులు , పోలీసులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్షలు జరగనున్నాయి. అభ్యర్థులు గంట ముందుగానే అంటే ఉదయం 9 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. గేట్స్ కాలేజీ రీజన్‌లో మొత్తం 13 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో గుత్తిలో 9, పామిడిలో 4 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుత్తిలో గేట్స్ కాలేజీ, శ్రీసాయి జూనియర్ కాలేజీ, ఎంఎస్ డిగ్రీ కాలేజీ, శ్రీసాయి డిగ్రీ కాలేజీ, ఏపీఆర్ స్కూల్, మోడల్ స్కూల్, కోట ఉన్నత పాఠశాల తో పాటు మరో రెండు కేంద్రాలు మొత్తం 9 కేంద్రాలు, పామిడిలో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. గుత్తి గేట్స్ కాలేజీ రీజన్‌లో మొత్తం 5,670 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. గుత్తి పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ నరసింగప్ప సిబ్బందికి సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు.

రాష్ట్రస్థాయి పోటీలకు బీకేఎస్ విద్యార్థులు

బుక్కరాయసముద్రం: మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్–14,17 బాల బాలికల అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం సుమంగళి, పీడీ గోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 20న జిల్లా స్థాయి నెట్‌బాల్ పోటీలు నిర్వహించగా, అండర్–14 బాలుర జట్టుకు సంజయ్‌రెడ్డి, అఖిల్, అండర్–14 బాలికల జట్టుకు కీర్తన, పావని, పూజిత, లక్ష్య ఎంపికయ్యారన్నారు. అండర్–17 బాలికల జట్టుకు నాగనందిని, నాగసాహిత్య, లక్ష్మి ఎంపికయ్యారన్నారు. ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరులో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

రీసర్వే సమర్థవంతంగా నిర్వహించండి



రీసర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ రాము

గుంతకల్లు రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ రాము సిబ్బందిని ఆదేశించారు. అనంతపురం – కర్నూలు జిల్లాల సరిహద్దు ప్రాంతం గుంతకల్లు మండలంలోని సంగాల గ్రామంలో అధికారులు శుక్రవారం రీసర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. గుంతకల్లు రెవెన్యూ సిబ్బందితోపాటు కర్నూలు జిల్లా, మద్దికెర మండలం, చిప్పగిరి మండలాల రెవెన్యూ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రీసర్వేను తహసీల్దార్ రాము పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ రెండు జిల్లాల నుంచి మూడు మండలాలకు చెందిన భూములు సర్వే నంబర్– 1 లో ఉన్న నేపథ్యంలో రీసర్వేను జాగ్రత్తగా సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ ఆదినారాయణ, మండల సర్వేయర్ మారెప్ప, వీఆర్వో కృష్ణ, కర్నూలు జిల్లా మద్దికెర, చిప్పగిరి మండలాల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు రోటరీపురంలో జీపుజాతా

బుక్కరాయసముద్రం: రోటరీపురంలో శనివారం ఉదయం 9 గంటలకు సీపీఎం ఆధ్వర్యంలో జీపుజాతా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శివారెడ్డి తెలిపారు. ప్రభు త్వం సేకరిస్తున్న భూమి, ఇళ్ల స్థలాలకు పరిహారం చెల్లించాలనే డిమాండ్‌తో జీపుజాతా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత

పుట్లూరు: మడ్డిపల్లి గ్రామంలో అక్రమ మద్యాన్ని తరలిస్తున్న నాగార్జున అనే వ్యక్తిని అరెస్ట్ చేసి, శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు సెబ్ అధికారులు తెలిపారు. కొండాపురం–మడ్డిపల్లి రోడ్డుపై 180 ప్యాకెట్ల మద్యాన్ని సీజ్ చేశామన్నారు.

కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

గార్లదిన్నె: ఖరీఫ్‌లో రైతులు పండించిన కంది పంట కొనుగోలుకు ప్రభుత్వం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసిందని ఏఓ సోమశేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో కంది పంట పండించిన రైతులు శనివారం నుంచి పట్టాదారు, బ్యాంకు ఖాతా పాసుపుస్తకం ,ఆధార్ కార్డులను తీసుకొని రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మండలంలో ఖరీఫ్‌లో 3,255 ఎకరాల్లో రైతులు కంది పంట సాగు చేశారన్నారు.

ఆర్‌బీకేల్లో వివరాలు నమోదు చేసుకోండి

గుంతకల్లు రూరల్: ప్రభుత్వ మద్దతు ధర కోసం కంది పంట విక్రయించే రైతులు ఆర్‌బీకేల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఓ స్వాతి సూచించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది కంది పంటకు ప్రభుత్వం క్వింటాకు రూ. 6,600 మద్దతు ధర ప్రకటించిందన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

తాడిపత్రి: మండల వ్యాప్తంగా వివిధ పంచాయతీల్లోని గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ రంగారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 నుంచి 27 వ తేదీలోపు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆలూరు బీసీ జనరల్ -1, భోగసముద్రం బీసీ జనరల్ -1, ఎస్సీ జనరల్ -1, గన్నెవారిపల్లి బీసీ మహిళ–2 చొప్పున పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

నేడు విద్యుత్ కోత

పామిడి: స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకూ విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మధుసూదన్ శుక్రవారం తెలిపారు.

గుత్తి ఆర్‌ఐగా సందీప్ బాధ్యతలు స్వీకరణ

గుత్తి రూరల్: గుత్తి ఆర్‌ఐగా సందీప్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఆర్‌ఐ గోపినాథ్ డీటీగా పదోన్నతిపై సెట్టూరుకు బదిలీ అయ్యారు. యల్లనూరు ఆర్‌ఐ సందీప్‌ను గుత్తికి బదిలీ చేశారు. అనంతరం తహసీల్దార్ మహబూబ్ బాషాను మర్యాదపూర్వకంగా కలిశారు.

నేడు వాహనాల వేలం

గుంతకల్లు రూరల్: గుంతకల్లు రూరల్ పోలీస్ స్టేషన్, సెబ్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని 9 ద్విచక్ర వాహనాలను స్థానిక సెబ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం వేలం వేస్తున్నట్లు రూరల్ ఎస్‌ఐ సురేష్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి వేలం ప్రారంభమవుతుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో 9 గొర్రెలు మృతి

పామిడి: పామిడి 44వ నంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 గొర్రెలు మృతిచెందాయి. శింగనమల మండలం చిన్న జలాలపురానికి చెందిన గొర్రెల కాపరి నారాయణస్వామి గొర్రెల మందను పామిడి పొలాలకు మేతకు తీసుకొస్తుండగా లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో గొర్రెలు మృతి చెందాయి. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యోనో యాప్ లింక్‌లపై అప్రమత్తంగా ఉండాలి

గుంతకల్లు రూరల్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యోనో యాప్ ద్వారా వచ్చే లింక్‌లపై ఖాతాదారులు అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం రూరల్ ఎస్‌ఐ సురేష్ తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఈ మధ్య కాలంలో ఎస్‌బీఐ యోనో యాప్‌కు సంబంధించిన పాన్‌కార్డు, ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోండి అంటూ వాట్సప్, ఈ మెయిల్, టెక్స్ట్ మెసేజెస్ ద్వారా లింక్‌లు పంపుతున్నట్లు తెలిపారు. ఎవరైనా మోసపోయినట్లయితే 1930కు ఫిర్యాదు చేయాలన్నారు.

ఉచిత వివాహాలకు నమోదు చేసుకోండి

పామిడి: పామిడి జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం ఆడపిల్లల వివాహాలకు నమోదు చేసుకోవాలని వసీదు ముతువలి, మాజీ కౌన్సిలర్ బీబీఎస్ రుక్మాన్ శుక్రవా రం తెలిపారు. ఏప్రిల్ 30న సామూహిక వివాహాలు నిర్వహిస్తామన్నారు.

రేపు గుత్తి మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారం

గుత్తి: గుత్తి వ్యవసాయ మార్కెట్‌యార్డు నూతన కమిటీ ఈ నెల 22న ఉదయం 10 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మార్కెట్‌యార్డు చైర్మన్‌గా చెవుల సునీల, వైస్ చైర్మన్‌గా రెక్కాల నాగిరెడ్డి, డైరెక్టర్లు (సభ్యులు) గా రాములమ్మ, సాంబ శివారెడ్డి, గోవిందు, చెన్న కేశవులు, అరుణ, రవూఫ్, పద్మావతి, ఆది లక్ష్మి, లక్ష్మీదేవి, మెహతాజ్, బ్రహ్మానంద రెడ్డి, అమర్ నాథ్, నాగరాజు, మరికొంతమంది ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి హాజరు అవుతున్నారని వైఎస్సార్ సీపీ నాయకుడు శ్రీనివాస రెడ్డి చెప్పారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

యల్లనూరు: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని ఇన్‌చార్జ్ ఎంపీడీవో రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేడికుర్తిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పౌష్టికాహారంపై అంగన్‌వాడీ కార్యకర్త వెంకటలక్ష్మమ్మను అడిగి తెలుసుకున్నారు.

చెత్తసంపద కేంద్రాన్ని తనిఖీ : మేడికుర్తిలోని చెత్తసంపద కేంద్రాన్ని ఇన్‌చార్జ్ ఎంపీడీవో రామచంద్రారెడ్డి పరిశీలించారు. అనంతరం తడి, పొడి చెత్త గురించి పంచాయతీ కార్యదర్శి సోమేష్‌ను అడిగారు.

యువకుడికి గాయాలు

పుట్లూరు: సూరేపల్లి సమీపంలో శుక్రవారం విద్యుదాఘాతంతో రాజేష్ అనే యువకుడికి గాయాలయ్యాయి. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మరమ్మతు చేస్తుండగా, షాక్ తగిలింది. వెంటనే అతన్ని గ్రామస్తులు ఆస్పత్రికి తరలించారు.

ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం అమలు చేయాలి



వీసీలో పాల్గొన్న మున్సిపల్ సిబ్బంది

తాడిపత్రి టౌన్ : ఈనెల 26 నుంచి మున్సిపాలిటీలో ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం అమలు చేయాలని మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ జబ్బార్ మియా వార్డు సచివాలయ శానిటేషన్ సెక్రటరీలను ఆదేశించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్లాస్టిక్ నిషేధం అమలుపై అమరావతి నుంచి మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ మున్సిపల్ కమిషనర్లు, వార్డు సచివాలయ అడ్మిన్, శానిటరీ సెక్రటరీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇన్‌చార్జ్ కమిషనర్ జబ్బార్‌మియా మాట్లాడుతూ ఈనెల 26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం అమలులోకి రానున్నట్లు తెలిపారు. మున్సిపల్ శానటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, సీనియర్ అసిస్టెంట్ చాంద్‌బాషా, వార్డు సచివాలయ అడ్మిన్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.